www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 28 మార్చి 2023
5
డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ



వెలిపై కలెక్టర్‌కు ఫిర్యాదు

ప్రజాశక్తి - రామచంద్రపురం



కలెక్టరేట్ వద్ద బాధిత కుటుంబం

తమను రెండేళ్లుగా వెలివేశారంటూ కె.గంగవరం మండలం బట్లపాలిక పంచాయతీ పరిధిలోని దొంగల గూడేనికి చెందిన బాధితులు మేడిశెట్టి నరసింహ మూర్తి, ఈశ్వరమ్మ దంపతులు సోమవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. గ్రామంలో ఏర్పడ్డ స్థల వివాదంతో కక్ష సాధింపు చర్యగా తమ కుటుంబాన్ని రెండేళ్లుగా గ్రామపెద్దలు వెలివేశారని తెలిపారు. గ్రామంలో ఎవరూ తమతో మాట్లాడరాదని, కనీసం ఆటోలు ఎక్కించుకునేందుకు కూడా నిరాకరిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

బయట మూత... లోపల కోత

యథావిధిగా కబేళా నిర్వహణ
దుర్వాసనతో స్థానికుల ఇబ్బందులు
40 ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోని సమస్య

ప్రజాశక్తి - రామచంద్రపురం

సుమారు నలభై ఏళ్లుగా పట్టణ ప్రజలను, ప్రయాణికులను వేధిస్తున్న సమస్య ఇంకా పీడిస్తూనే ఉంది. బయట మూసేసి ఉన్నా లోపల యథావిధిగా కబేళాను నిర్వహణ జరిగిపోతోంది. ఫలితంగా తీవ్రమైన దుర్వాసనతో ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. అయినా పట్టించుకునే నాధుడే కరువయ్యారు.

కేసు కోర్టు పరిధిలో ఉంది

రామచంద్రపురం-కాకినాడ మెయిన్ రోడ్డులోని వోదవరం చెంతన ఉన్న కబేళాపై 2021లో కేసు నమోదు చేశాం. నలుగురిని అరెస్టు చేసి కేసు నమోదు చేశాం. దీనికి సంబంధించిన కేసులు ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉన్నాయి. ప్రజలకు, ప్రయాణికులకు నిత్యం సమస్యగా ఉన్న ఈ కబేలా పూర్తిగా తొలగించాలి. జీవనోపాధికి భంగం వాటిల్లకుండా మరో ప్రాంతానికి తరలిస్తే సమస్య పరిష్కారం అవుతుంది.

- సురేష్, ఎస్ఐ, రామచంద్రపురం



బయటకు మూసివేసిన ఉన్న కబేళ నిర్వహించే షెడ్డు

రామచంద్రపురం నుంచి కాకినాడ వెళ్లే మెయిన్ రోడ్డులో 40 ఏళ్ల క్రితం నుంచి కబేళాను నిర్వహిస్తున్నారు. కబేళా వ్యర్థాలు, దుర్వాసనతో దీనిపై పలువురు ఫిర్యాదులు చేశారు. ఈ నేపథ్యంలో రామచంద్రపురం పోలీసులు 2021 మార్చిలో దీన్ని మూయించేశారు. రెండు మూడు రోజులు కార్యకలాపాలు నిలిచిపోయాయి. తరువాత నుంచి బయటకు మూత వేసినా లోపల మాత్రం గుట్టు చప్పుడు కాకుండా పశువుల వధను నిర్వహిస్తున్నారు. దీంతో మళ్లీ ఆ పరిసర ప్రాంతంలో తీవ్రమైన దుర్గంధం వెదజల్లుతోంది. అపరిశుభ్ర వాతావరణం నెలకొని ఉండడంతో అటు వెళ్లాలంటే భయపడే పరిస్థితి ఏర్పడింది. దీనిని తొలగించాలని రామచంద్రపురం, వోదవరం ప్రాంత ప్రజలు పలుమార్లు ఫిర్యాదు చేసినా నేటికీ సమస్య పరిష్కారం కాలేదు. దీనిపై పోలీసులు కేసులు నమోదు చేస్తున్నా ఫలితం ఉండటం లేదు. ఈ కబేళాపై ఆధార పడి జీవిస్తున్న కొందరు వ్యక్తులు కోర్టును ఆశ్రయించారు. ఇది తమ బతుకు తెరువు సమస్య అని, మూసేస్తే తాము జీవనోపాధిని కోల్పోతామని కోర్టుకు తెలిపారు. దీంతో ఈ సమస్య పరిష్కారానికి బ్రేకులు పడింది. దీంతో యథావిధిగా కబేళాను గుట్టుచప్పుడు కాకుండా నిర్వహించేస్తున్నారు. ఈ సమస్యపై రాజకీయ నాయకులు తూతూ మంత్రంగా స్పందించి వదిలేయడంతో నాలుగు దశాబ్దాలుగా పట్టణ ప్రజలు ఇబ్బందులు తప్పడం లేదని విమర్శలున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి కబేలా సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. కబేళాపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వారికి ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేసి ఇక్కడ నుంచి కబేళాను తొలగించాలని వారు కోరుతున్నారు.



తహశీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న ఎపి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కారెం తదితరులు

భూస్వాములు చేతుల్లో ఉన్న కొబ్బరి చెట్లను
దళిత, బలహీన వర్గాలకు పంచాలి

ప్రజాశక్తి-రాజోలు

జిల్లాలోని ఎదురులంక రేవు మొదలుకొని సఖినేటిపల్లి రేవు వరకు రోడ్ల కిరువైపులా పంచాయతీ, ఆర్‌అండ్‌బి రోడ్లు, ఇరిగేషన్ కాలువగట్లు, చెరువు గట్లు, పోరంబోకు భూముల్లో కొబ్బరిచెట్లు భూస్వాములు చేతుల్లో ఉన్నాయని, వాటిని వ్యవసాయ కూలీలు, దళిత, బలహీన వర్గాల వారికి అందించాలంటూ తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. వ్యవసాయకార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భూస్వాములు చేతుల్లో ఉన్న కొబ్బరి చెట్లను పేదలకు పంచాలన్నారు. 99 సంవత్సరాలు లీజు పేరుతో అనేకేళ్లుగా కొబ్బరి చెట్లను కొన్ని భూస్వామ్య కుటుంబాలు అక్రమంగా అనుభవిస్తున్నాయన్నారు. భూమిలేని నిరుపేద వ్యవసాయ కార్మిక కుటుంబాలకు వీటిని పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. 1996 తర్వాత 99 ఏళ్ల లీజు రద్దయిందన్నారు. నాటి నుండి ఒక్క రూపాయి కూడా ప్రభుత్వానికి కట్టకుండా భూస్వామ్య కుటుంబాలు కొబ్బరి చెట్ల ఫలసాయాన్ని అనుభవిస్తున్నాయన్నారు. తక్షణం కొబ్బరి చెట్లను స్వాధీనం చేసుకుని పేదలకు పంచాలని లేని పక్షంలో ప్రత్యక్ష ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఉపాధి హామీ సమస్యలను పరిష్కరించాలన్నారు. రెండు పూటలా పని రద్దు చేయాలన్నారు. 200 రోజులు పని కల్పించాలని, రోజుకు రూ.600 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కౌలు రైతు సంఘం జిల్లా ఉపాద్యాక్షులు పీతల రామచంద్రరావు మాట్లాడుతూ దళితులకు, వ్యవసాయ కార్మికులకు పేదలకు కొబ్బరి చెట్లు పంపిణీ చేయాలన్నారు. ఈ పోరాటానికి సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందన్నారు. అనంతరం తహశీల్దార్ బి.మురళీముక్తేశ్వరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తాడి శ్రీరామ్మూర్తి, బళ్ల పర్వతాలు పలువురు వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు.

'శ్రీరామ్' ఆగడాలపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - అమలాపురం

అమలాపురం పట్టణంలోని శ్రీరామ్ వాహన ఫైనాన్స్ కంపెనీ ఆగడాలపై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ప్రయివేటు ఫైనాన్స్ కంపెనీల ఆగడాలు రోజురోజుకీ మితిమీరుతున్నాయన్నారు. ఫైనాన్స్ కంపెనీల వేధింపులు భరించలేక అనేకమంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. మహిళలు అని కూడా చూడకుండా ఇళ్ళల్లోకి చొరబడి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. ఇటీవల కాలంలో పద్మ పూజిత ఫైనాన్స్ కంపెనీ ప్రతినిధులు ఇఎంఐ చెల్లించలేదనే కారణంతో గర్భిణి భర్తను కిడ్నీప్ చేశారన్నారు. ఈ ఘటన మరువకముందే శ్రీరామ్ వాహన ఫైనాన్స్ కంపెనీ ఆగడాలు బయటికి వచ్చాయన్నారు. అమలాపురం పట్టణానికి చెందిన వాసంశెట్టి సుధీర్‌రాజు 2013లో టాటా మ్యాజిక్ వాహనాన్ని రూ.1.30లక్షలకు ఫైనాన్స్ చేయించాడు. అనంతరం రూ.86 వేల వరకూ వాయిదాలు చెల్లించాడు. 2014లో రెండు వాయిదాలు పెండింగ్‌లో ఉన్నాయనే నేపంతో టాటా మ్యాజిక్ వాహనాన్ని శ్రీరామ్ వాహన ఫైనాన్స్ వారు సీజ్ చేసి తీసుకెళ్లిపోయారు. 2015 జనవరి 2న ఈ టాటా మ్యాజిక్ వాహనాన్ని ఓపెన్ ఆక్షన్‌లో పెట్టి రూ.36 వేలకు అమ్మేశారు. సుమారు 8 ఏళ్ల తర్వాత రూ.3.60లక్షలు చెల్లించాలని లేని పక్షంలో ఇంటిని వేలం వేసి, జైలుకు పంపుతామని ఈ మేరకు లీగల్‌గా కేసు నమోదు చేశామని వాసంశెట్టి సుధీర్‌రాజు తల్లి తండ్రులను బెదిరిస్తున్నారని తెలిపారు. తమకు న్యాయం చేయాలని శ్రీరామ్ వాహన ఫైనాన్స్ వారి వేధింపులను నుంచి తమకు రక్షణ కల్పించాలని వాసంశెట్టి మణిమాల ఆవేదన వ్యక్తం చేశారు. రూ.3లక్షల విలువ చేసే వాహనాన్ని తన నుంచి బలవంతంగా తీసుకెళ్లి రూ.36వేలకు అమ్మేశారని, ఇప్పుడు తనను రూ.3.60లక్షలు కట్టాలని వేధిస్తున్నారని బాధితుడు వాసంశెట్టి సుధీర్‌రాజు ఆవేదన వ్యక్తం చేశారు. రూ.3లక్షల విలువైన వాహనాన్ని రూ.36వేలకు అమ్మినట్టు చూపింపి సుధీర్‌రాజును ఫైనాన్స్‌స కంపెనీ మోసగించిందని, దీనిపై క్రిమినల్ కేసు నమోదు చేసి బాధితుడికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై కలెక్టర్, ఎస్‌పిలకు ఫిర్యాదు చేయనున్నట్టు కారెం తెలిపారు.

సౌకర్యాల కల్పనకు కృషి : ఎంఎల్‌ఎ చిర్ల

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి వెంకన్న ఆలయానికి వచ్చే యాత్రికుల సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానని ఎంఎల్‌ఎ చిర్ల జగ్గిరెడ్డి తెలిపారు. సోమవారం ఆలయ ప్రాంగణంలో యాత్రికుల సౌకర్యార్థం రూ.5.50 కోట్లతో చేపట్టబోయే వకుళమాత అన్నదాన భవనానికి భూమి పూజ చేశారు. అనంతరం యాత్రికుల సౌకర్యాలపై చైర్మన్ రుద్రరాజు రమేష్‌రాజు, ధర్మకర్తల మండలి సభ్యులు, ఇఒ సత్యనారాయణరాజులతో కలిసి ఆయన సమావేశం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి కాలినడకన వచ్చే యాత్రికులకు కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో రుడా చైర్మన్ మేడపాటి షర్మిలారెడ్డి, జడ్‌పిటిసి సభ్యులు బోనం సాయిబాబా, ఎంపిపి కె.అన్నపూర్ణ, ఎంఎంసి మాజీ చైర్మన్ రామరాజు, కనుమూరి శ్రీనివాసరాజు, పాల నాగేశ్వరరావు, ఎపి అవుట్‌సోర్సింగ్ డైరెక్టర్ కప్పల శ్రీధర్, సర్పంచ్ పోసిరాజు పాల్గొన్నారు.

సచివాలయ కన్వీనర్‌కు చైర్మన్ పరామర్శ

ప్రజాశక్తి - మండపేట

స్థానిక 2వ వార్డు సచివాలయ కన్వీనర్ జుత్తుక లీలావతి భర్త ఇటీవల మరణించడంతో ఆమెను మున్సిపల్ చైర్మన్ పతివాడ నూకదుర్గారాణి, కౌన్సిలర్ చిట్టూరి సతీష్, పట్టణ జెసిఎస్ కన్వీనర్ యరమాటి వెంకన్నబాబు సోమవారం పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి వెంట వైసిపి నాయకులు నాగులపల్లి ఈశ్వరరావు, చంద్రమల్ల లాజరు ఉన్నారు.

తూతూ మంత్రంగా గ్రామసభ

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలంలోని తోటపేట పంచాయతీలో సోమవారం జరిగిన ఉపాధి గ్రామసభ తూతూ మంత్రంగా సాగింది. వార్డు సభ్యులను, ఎంపిటిసి సభ్యుడిని పిలవకపోవడంతో వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామసభపై ఎలాంటి ప్రచారం నిర్వహించకుండా రహస్యంగా సమావేశం నిర్వహించారని వార్డు సభ్యులు ఇళ్ల సూరిబాబు, కాటే శ్రీనివాసరావు, ఎంపిటిసి అల్లం నాగసయ్య తెలిపారు. దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని వారు వివరించారు.

3వ విడత ఆసరా సొమ్ము జమ

ప్రజాశక్తి- కొత్తపేట

మూడో విడత వైఎస్ఆర్ ఆసరా సొమ్ములు లబ్ధిదారుల ఖాతాలకు జమయ్యాయని ఎంఎల్‌ఎ చిర్ల జగ్గిరెడ్డి తెలిపారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో జరిగిన వైఎస్ఆర్ ఆసరా కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కొత్తపేట నియోజకవర్గంలోనే అత్యధికంగా 6,297 పొదుపు సంఘాలకు రూ.54,77,35,379 జమ చేశారన్నారు. కొత్తపేట మండలంలో 1,672 పొదుపు సంఘాలకు రూ.15,85,51,372 జమ చేశారన్నారు. దీనిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కిమ్స్ విద్యార్థులకు ర్యాంకులు

ప్రజాశక్తి- అమలాపురం

డాక్టర్ వైఎస్ఆర్ యూనివర్సిటీ అఫ్ హెల్త్ సైన్సెస్ నిర్వహించిన పారా మెడికల్ డిగ్రీ ఫైనల్ పరీక్షల్లో అమలాపురం కిమ్స్ పారామెడికల్ కళాశాల విద్యార్థులు ప్రథమ ర్యాంకులు సాధించి ప్రతిభ కనబర్చారు. బిఎస్‌సి పెర్ఫ్యూజన్ టెక్నాలజీ విద్యార్థి జె.మిల్కీసడక్, బిఎస్‌సి ఆప్టోమెట్రీ టెక్నాలజీ విద్యార్థి పి.మాలిని, బిఎస్‌సి ఇమేజింగ్ టెక్నాలజీ విద్యార్థి వై.సుసన్న, బిఎస్‌సి. ఆప్టోమెట్రీ టెక్నాలజీ విద్యార్థి పి.రాణి యూనివర్సిటీ స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించారు. వీరిని కిమ్స్ చైర్మన్ కెవివి.సత్యనారాయణరాజు, ఎమ్‌డి రవికిరణ్ వర్మ, డీన్ ఆనంద్ ఆచార్య, మెడికల్ డైరెక్టర్ హరికిరణ్‌వర్మ, పారామెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఫరీద్‌బాబు, జనరల్ మేనేజర్ రమేష్ విద్యార్థులను అభినందించారు.

104 ద్వారా గ్రామాల్లో వైద్య సేవలు

ప్రజాశక్తి - అమలాపురం

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఫ్యామిలీ ఫిజీషియన్ డాక్టర్ వైద్య సేవల కోసం జిల్లాకు 15 హెల్త్ సర్వీసెస్ మొబైల్ మెడికల్ క్లినిక్ 104 వాహనాలను మంజూరు చేసిందని కలెక్టర్ హిమాన్షుశుక్లా తెలిపారు. సోమవారం స్థానిక జిఎంసి బాలయోగి స్టేడియంలో 104 వాహనాలను కలెక్టర్, పి.గన్నవరం ఎంఎల్‌ఎ కొండేటి చిట్టిబాబులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్య విద్యా రంగాలకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. ప్రస్తుతం మెరుగైన వైద్య సేవలను వైద్య బృందంతో గ్రామాల్లో మొబైల్ మెడికల్ క్లినిక్ ద్వారా అందించడం సంతోషదాయకమన్నారు. ఎంఎల్‌ఎ చిట్టిబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యం పట్ల అత్యంత శ్రద్ధ వహిస్తుందన్నారు. ఈ సేవలన సద్వినియోగంచేసుకోవాలన్నారు. అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సిహెచ్‌వి.భరతలక్ష్మి మాట్లాడారు. జిల్లాలో ప్రస్తుతం104 అంబులెన్సులు 22 పనిచేస్తున్నాయని, మరో 15 అంబులెన్సులు జిల్లాకు వచ్చాయన్నారు. ఈ వాహనాలను ఐ.పోలవరం, అయినవిల్లి, ఉప్పలగుప్తం, మామిడికుదురు, పి.గన్నవరం, రాజోలు, మల్కిపురం, సఖినేటిపల్లి, అంబాజీపేట, రావులపాలెం, ఆలమూరు, మండపేట, కె.గంగవరం మండలాలకు కేటాయించామన్నారు. ఈ కార్యక్రమంలో 104 మొబైల్ మెడికల్ క్లినిక్ ఆరోగ్య సేవల సమన్వయ అధికారి స్వామి, స్థానిక ప్రాంతీయ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.



104 వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎంఎల్‌ఎ చిట్టిబాబు

దారికి అడ్డంగా ఇసుక, కంకర గుట్టలు

ప్రజాశక్తి-రాజోలు



రోడ్డుకు అడ్డంగా వేసిన ఇసుక, గ్రావెల్ గుట్టలు

రాజోలులోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎదురుగా నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన జి ప్లస్ 4 అపార్ట్‌మెంట్ పక్కన ఉన్న రహదారికి అడ్డుగా వాహనాలు వెళ్లేందుకు వీలు లేకుండా కంకర, ఇసుక గుట్టలను డంప్ చేసి వదిలేశారు. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై పంచాయతీ అధికారులకు సమాచారం ఇచ్చినా ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం చేపట్టడంతోం గతంలో ఉన్నతాధికారులు నోటీసులు ఇచ్చారు. అయినా అపార్ట్‌మెంట్ నిర్వాహకులు యథావిధిగా నిర్మాణం చేపట్టడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

విద్యార్థిని పట్ల పీడీ అసభ్యకర ప్రవర్తన

మామిడికుదురు : అప్పనపల్లి హైస్కూల్లో పీడీగా పనిచేస్తున్న పి.సురేష్‌బాబు విద్యార్థినిల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారు. విద్యార్థినిల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేయడంతో ఈ ఘటన సోమవారం వెలుగు చూసింది. 6వ తరగతి విద్యార్థిని పట్ల పీడీ అసభ్యకర ప్రవర్తనపై విద్యార్థిని తల్లితండ్రులు హెచ్ఎం జి.సాయిబాబుకు ఫిర్యాదు చేశారు. ఆయన సర్పంచ్ గెడ్డం మంగాదేవి దష్టికి తీసుకువెళ్లారు. దీంతో సర్పంచ్ పీడీతో ఐదు రోజులు సెలవు పెట్టించారు. తిరిగి ఆయన సోమవారం విధులకు హాజరు కావడతో సమస్య భగ్గుమంది. గతంలో పెదపట్నం హైస్కూలులో పనిచేసిన సమయంలో ఇదేవిధంగా ప్రవర్తించేవారని పలువురు చెబుతున్నారు. పీడీపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

స్పందనలో ప్రజా సమస్యలు పరిష్కారం

ప్రజాశక్తి - అమలాపురం

స్పందనలో వచ్చే అర్జీల పట్ల సానుకూలంగా స్పందించి సకాలంలో పరిష్కార మార్గాలు చూపాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ స్పందన హాల్లో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో 215 అర్జీలను జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర, డిఆర్‌ఒ సిహెచ్.సత్తిబాబులతో కలిసి కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీలు రీ ఓపెన్ కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మండల స్థాయి అర్జీలపై ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మండల అధికారులతో సంప్రదించి అక్కడికక్కడే పరిష్కార మార్గాలు చూపారు. సమస్యలపై పరిష్కార మార్గాలు క్రియాత్మకంగా, సంతృప్తికర స్థాయిలో ఉండాలని ఆదేశించారు. రాష్ట్ర స్థాయిలో గ్రీవెన్స్ అర్జీలపై పర్యవేక్షణ వ్యవస్థ కొనసాగుతోందన్నారు. గడువు దాటిన అర్జీలు లేకుండా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన స్పష్టం చేశారు. డిఆర్ఓ సత్తిబాబు మాట్లాడుతూ జిల్లా అధికారులు తమ పరిధిలోని కోర్టు కేసులపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుని కౌంటర్ ఫైల్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఇఇ డివి.రాంగోపాల్, డిసిహెచ్ఎస్ పద్మశ్రీరాణి, అదనపు డిఎంఅండ్‌హెచ్ఒ సి.భరత్‌లక్ష్మి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కె.నాగేశ్వరరావు, పశుసంవర్ధక శాఖ జెడి డాక్టర్ ఎ.జైపాల్, జిల్లా ఉద్యాన అధికారి మల్లికార్జునరావు, జిల్లా సహకార అధికారి రాధాకృష్ణారావు, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ కె.తులసి, డిఆర్‌డికె పీడీ వి.శివశంకర్ ప్రసాద్, హౌసింగ్ జిల్లా అధికారి సిహెచ్.బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ అసోసియేషన్ వివాదానికి తెర

రావులపాలెం : ఆంధ్రప్రదేశ్ కబడ్డీ అసోసియేషన్ గుర్తింపు వివాదానికి తెరపడింది. నాలుగేళ్లుగా ఉన్న వివాదానికి ఎపి హైకోర్టు ముగింపు పలికింది. ఇకపై ఆంధ్రప్రదేశ్ కబడ్డీ అసోసియేషన్‌గా అమెచ్యూర్ కబడ్డీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, ఆంధ్రప్రదేశ్ కబడ్డీ అసోసియేషన్ కొనసాగాలని ఎపి హైకోర్టు తీర్పు చెప్పింది. సోమవారం సాయంత్రం ఎపి కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ గొలుగూరి వెంకటరెడ్డి, కార్యదర్శి యలమంచిలి శ్రీకాంత్ సిఆర్‌సి కాన్ఫెరెన్సీ హాలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈవిషయాన్ని వెల్లడించారు. తాము అధ్యక్షులు, కార్యదర్శిగా కొనసాగుతున్న సంఘానికే గుర్తింపు నిస్తూ ఎకెఎఫ్ఐ ఉత్తర్వులు జారీచేసిందని తెలిపారు.

క్యాన్సర్ బాధితునికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - కొత్తపేట

మండలంలోని చిన్నగూళ్ల పాలెం గ్రామానికి చెందిన వాసంశెట్టి గంగాధర్ కొంత కాలం నుంచి పేగు క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. అతని వైద్య చికిత్స నిమిత్తం మండల యువ శెట్టిబలిజ సంఘం రూ.10వేలు ఆర్థిక సాయం చేసింది. మరింత మంది దాతలు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు బొక్కా ప్రసాద్, గౌరవ అధ్యక్షులు యనమదల శ్రీనివాస్, గౌరవ సలహాదారులు కొప్పిశెట్టి వాసు, ఖండ్రిగ ఉప సర్పంచ్ కడలి పార్థ సారథి తదితరులు పాల్గొన్నారు.

గుడ్ సీడ్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్, అమలాపురం నియోజకవర్గ వైసిపి నాయకుడు కుంచే రమణారావు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని సర్పంచ్ పెనుమాల సునీత అన్నారు. బండారులంకలో ఆదివారం జరిగిన అగ్ని ప్రమాదంలో నిర్వాసితులైన చందన దేవారత్నం, దొడ్డిపట్ల పల్లావతి, కారుపర్తి నాగ సత్యవతి, ఆశపు సత్యవతి, కె.శ్రవణాంబ కుటుంబాలకు సాయం అందించారు. నిత్యావసర సరుకులు, బియ్యం, వంట సామగ్రి, దుస్తులు అందించారు.

అమలాపురం రూరల్ మండలం బండారులంక పేరివారి కాలనీలో జరిగిన అగ్నిప్రమాద బాధితులను మాజీ ఎంఎల్‌ఎ అయితాబత్తుల ఆనందరావు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు సోమవారం పరామర్శించారు. టిడిపి గ్రామ అధ్యక్షులు పిచ్చుక శ్యామ్ ఆధ్వర్యంలో జడ్‌పిటిసి మాజీ సభ్యులు చింతా శంకరమూర్తి, మాడా మాదవి, కేబుల్ దుర్గ కార్యకర్తలు సమాకూర్చిన బియ్యం, నిత్యావసరాలు, చీరలు అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడ సోంబాబు, రాష్ట్ర కార్యదర్శి పెచ్చేటి చంద్రమౌళి, టిడిపి మండల అధ్యక్షులు మల్లుల పోలయ్య, పొలామూరి ధర్మ పాల్, మంద గెద్దయ్య, తిక్కిరెడ్డి నేతాజీ, పెచ్చేటి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు పూర్తయ్యేది ఎప్పటికి?

మండపేట : మండపేట - ద్వారపూడి రోడ్డు పనులు ఎప్పటికి పూర్తి అవుతాయని ఎంఎల్‌ఎ వేగుళ్ల జోగేశ్వరరావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సోమవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ద్వారపూడి రోడ్డు పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయన్నారు. కొద్ది రోజుల నుంచి పనులు నిలిచిపోవడంతో స్థానికులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. దుమ్ము, ధూళితో ప్రజలకు అవస్థలు తప్పడం లేదన్నారు. చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతోనే పనులకు ఆటంకం కలిగినట్లు తెలిసిందన్నారు. ఇటీవల మండలంలో చేపట్టిన రోడ్ల మరమ్మతు పనుల్లో నాణ్యత లేకపోవడంతో పాడైపోతున్నాయన్నారు. పనులు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. ఈ సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, వాదా ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

విలువలపై రాపాక మాట్లాడడం శోచనీయం

అమలాపురం రూరల్ : జనసేన పార్టీలో గెలిచి వైసిపి పంచన చేరిన రాజోలు ఎంఎల్‌ఎ రాపాక వరప్రసాదరాజు విలువలు గురించి మాట్లాడటం శోచనీయమని శ్రీశైలం ట్రస్ట్ బోర్డు మాజీ సభ్యులు చింతా శంకరమూర్తి అన్నారు. రూ.10 కోట్లు టిడిపి ఆశ చూపిందని చెప్పడం ప్రజల చెవిలో పూలు పెట్టడమేనన్నారు. ఆఫర్ వచ్చిన వెంటనే చెప్పకుండా ఇంత వరకూ రాపాక ఎందుకు దాచారో అదికూడా చెప్పాలని డిమాండ్ చేశారు. జనసేన గుర్తుపై గెలిచి రాజీనామా చేయకుండా వైసిపి ఎంఎల్‌సి అభ్యర్థులకు ఓటు వేసినప్పుడు విలువలు గుర్తుకురాలేదా? అని ఆయన ప్రశ్నించారు.

ఎన్ఎంఎంఎస్‌కు గొల్లవిల్లి విద్యార్థిని ఎంపిక

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

ఎన్ఎంఎంఎస్ ఉపకార వేతనానికి గొల్లవిల్లి జడ్‌పి ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థిని బడుగు మనశ్విని ఎంపికైందని హెచ్ఎం ఎల్.రాణి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా మనశ్వినిని పిఎంసి చైర్మన్ దోనిపాటి రమావెంకటరమణ, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు అభినందించారు.

విజయోత్సవ ర్యాలీ జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి - మండపేట, ఆత్రేయపురం

ఎంఎల్‌సిగా గెలుపొంది ఈ నెల 28న తొలిసారిగా జిల్లాకు విచ్చేస్తున్న బొమ్మి ఇజ్రాయేల్‌కు ఘనంగా స్వాగతం పలికేందుకు పెద్ద ఎత్తున దళితులు తరలివచ్చి విజయోత్సవ ర్యాలీని జయప్రదం చేయాలని వైసిపి దళిత నాయకులు పలివెల సుధాకర్ పిలుపునిచ్చారు. మంగళ వారం మధ్యాహ్నం 12 గంటలకు రావులపాలెం నుంచి అమలాపురం మీదుగా ఆయన స్వగ్రామమైన గోడి వరకూ ఈ విజయోత్సవ ర్యాలీ జరుగుతుందన్నారు. బొమ్మి ఇజ్రాయిల్‌కు మంగళవారం ఘన స్వాగతం పలకాలని ఆత్రేయపురం మండల సీనియర్ వైసిపి నాయకులు కొల్లి శ్యాంసన్ పిలుపునిచ్చారు.

10నుంచి లారీ డ్రైవర్ల సమ్మె

ప్రజాశక్తి - రామచంద్రపురం

రామచంద్రపురంలోని న్యూ కోనసీమ క్వారీ లారీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో డ్రైవర్లు, హెల్పర్లు జీతాలు, బేటాలు పెంచడంలో యజమాన్యాల నిర్లక్ష్యానికి నిరసనగా ఏప్రిల్ 10 నుంచి సమ్మెలోకి వెళ్లాలని నిర్ణయించుకున్నట్లు సిపిఎం నాయకులు నూకల బలరాం తెలిపారు. కరోనా సమయం నుండి ఇప్పటి వరకూ జీతాలు, బేటాలు పెంచలేదన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి పోవడంతో జీతాలు సరిపోక కార్మికులు ఆర్థికపరమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. సమ్మె నోటీసులను యాజమాన్యానికి, తహశీల్దార్, ఆర్‌డిఒకు అందించామని తెలిపారు.

20వ వార్డులో మున్సిపల్ చైర్మన్ పర్యటన

ప్రజాశక్తి - మండపేట

మండపేట పట్టణంలోని 20వ వార్డులో మున్సిపల్ చైర్మన్ పతివాడ నూకదుర్గరాణి సోమవారం పర్యటించారు. ఇంటింటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పలు సమస్యలను కాలనీ వాసులు ఆమె దృష్టికి తీసుకెళ్లారు. వీటిని పరిష్కరించాలని చైర్మన్ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో భాగంగా వార్డు ప్రజలకు సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులను పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ కన్వీనర్ యారమాటి వెంకన్నబాబు, సచివాలయ కన్వీనర్లు పేరూరి మాధవి, గనిపే భూషణం పాల్గొన్నారు.


కొబ్బరి ఆధారిత పరిశ్రమల స్థాపనకు కృషి

అమలాపురం : కొబ్బరి ఆధారిత పరిశ్రమల స్థాపనకు కృషి చేయాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా స్వయం సహాయక సంఘాల సభ్యులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో కోనసీమ జిల్లా పరిధిలో వైఎస్ఆర్ క్రాంతి పథం, చిన్న తరహా పరిశ్రమలు అభివద్ధి, బ్యాంక్ ఆఫ్ ఇండియా మైక్రో ఎంటర్‌ప్రైజెస్ ప్రమోషన్ ప్రోగ్రాం సంయుక్తంగా 34 యూనిట్ల రూ.58 లక్షల రుణాలను మంజూరు చేసింది. ఈ చెక్కులను లబ్ధిదార మహిళలకు ఆయన అందించారు. ఈ 34 యూనిట్ల ఏర్పాటుతో 128 మందికి ఉపాధి లభిస్తుందని తెలిపారు. కొబ్బరి ఆధారంగా తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలను అర్జించే విధంగా అత్యాధునిక టెక్నాలజీతో పరిశ్ర మల స్థాపనకు డ్వాక్రా మహిళలు ఆలోచన చేస్తే అందుకు అనుగు ణమైన చర్యలు ప్రభుత్వ పరంగా తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీ ణాభివద్ధి సంస్థ పీడీ వి.శివశంకర్‌ప్రసాద్, ఎల్‌డిఎం లక్ష్మీనారాయణ, చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి బ్యాంకు ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

439 మంది రైతులకు భూ హక్కు పత్రాల పంపిణీ

రామచంద్రపురం : కె.గంగవరం మండలంలోని శివల గ్రామంలో 439 మంది రైతులకు సోమవారం భూ హక్కు భూ రక్ష పత్రాలను పంపిణీ చేశారు. సర్పంచ్ అనుసూరి సాయిబాబు అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పంపన నాగమణి మార్కెట్ కమిటీ ఛైర్మెన్ పండు గోవిందరాజు, వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ ఇళ్ల సూర్య నారాయణ, గ్రామ కన్వీనర్ రాజేంద్ర, కొప్పిశెట్టి శ్రీనివాసు, విఆర్‌ఒ జె.రమేష్‌కుమార్, రెవెన్యూ సహాయకులు, పంచాయతీ సెక్రటరీ సుబ్బారావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



నేరాలు ఘోరాలు

ఆటో ప్రమాదంలో నలుగురికి గాయాలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఎచ్చిపాలెం పరిధిలో జాతీయ రహదారి 216 పై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు మహిళ ఉపాధ్యాయులకు గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల మేరకు కాకినాడ నుంచి ఆటోలో ఇంజరం హైస్కూల్‌కి వెళుతున్న ఉపాధ్యాయులు ఉన్న ఆటో ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి మరో ప్రమాదానికి గురై రోడ్డుపై ఉన్న కారును ఢీకొంది. ఈ ప్రమాదంలో వ్యాయామ ఉపాధ్యాయురాలు లంకే చంద్రావతి, ఉపాధ్యాయులు సుభద్ర, విద్యాలక్ష్మి, నిరంజలకు గాయాలయ్యాయి. ఉపాధ్యాయిని సుభద్రకు తీవ్ర గాయాలు కాగా చేయి విరిగినట్లు తెలిపింది. కోరంగి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం విక్రేత అరెస్టు

ప్రజాశక్తి - గండేపల్లి

తాళ్లూరు గ్రామ శివారులోని పాన్ షాప్‌లో మద్యం విక్రయిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు గండేపల్లి ఎస్ఐ గణేష్ కుమార్ షాప్ పై దాడి చేశారు. మద్యం అమ్ముతున్న మర్రి త్రిమూర్తులును అరెస్ట్ చేసి అతని వద్ద నుండి రూ.3350 విలువ చేసే మద్యం బాటిళ్లను స్వాధీన చేసుకుని అతని పై కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం పెద్దాపురం కోర్టుకు తరలించారు. ఎవరైనా అక్రమ మద్యం అమ్మినా, దాబా హోటల్లో మందు సిట్టింగులు పెట్టిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.



విజిలెన్స్ దాడుల్లో సీజ్ చేసిన సిలిండర్లు

విజిలెన్స్ దాడుల్లో 6 సిలిండర్లు సీజ్

ప్రజాశక్తి- ధవళేశ్వరం

విజిలెన్స్ ఎస్‌పి పివి.రవికుమార్ ఆదేశాల మేరకు సోమవారం ధవళేశ్వరంలో ఒక క్యాటరింగ్ పాయింట్‌లో నిర్వహించిన దాడుల్లో ఆరు గృహ వినియోగ సిలిండర్లు స్వాధీనం చేసుకున్నారు. ఇమ్మి క్యాటరింగ్ పాయింట్ యజమాని నేతల ఇమ్మాన్యుయేల్‌పై 6ఎ కేసు నమోదు చేశారు. ఈ తనిఖీల్లో ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి, జియాలజిస్ట్ లక్ష్మీనారాయణ, కానిస్టేబుల్స్ వలీ, లోవకుమార్ రెవెన్యూ, సివిల్ సప్లయిస్ అధికారులు పాల్గొన్నారు.

కాలువలోకి లారీ బోల్తా

ప్రజాశక్తి-మండపేట

మండలంలోని తాపేశ్వరం గ్రామంలో మూడు విగ్రహాల వద్ద ఉన్న పంట కాలువలో గ్రావెల్ లారీ ఆదివారం అర్ధరాత్రి బోల్తా పడింది. ఆ పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న పనుల కోసం గ్రావెల్ తీసుకువచ్చిన లారీ రోడ్డు అంచు దిగిపోయి కాలువలోకి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఎవరికి ఏమీ కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

వేగంగా అర్జీల పరిష్కారం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

స్పందనలో వచ్చిన ప్రతి అర్జీనీ నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించాలని జెసి ఎన్.తేజ్ భరత్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన స్పందన కార్యాక్రమంలో ఆయన డిఆర్‌ఒ జి.నరసింహులుతో కలసి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ స్పందన వినతుల పరిష్కారంలో నాణ్యతా ప్రమాణాలను మెరుగుపరచుకొని పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. స్పందన కార్యక్రమంలో స్వీకరించే ప్రతి దరఖాస్తునూ 24 గంటల్లో ఓపెన్ చేయ్యాలని స్పష్టం చేశారు. మండల స్థాయిలో కూడా అర్జీలను నాణ్యత కలిగిన పరిష్కారం కోసం చర్యలు పెరగాల్సి ఉందన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న స్పందన కార్యక్రమంలో ఏ ఒక్కరూ నిర్లక్ష్య ధోరణిని ప్రదర్శించకుండా జవాబుదారీతనంతో పరిష్కరించాలని, ఏ ఒక్క దరఖాస్తు మార్గదర్శక పరిధి దాటి వెళ్లకుండా అన్ని జాగ్రత్తలూ తీసుకోవాలన్నారు. సోమవారం ప్రజల నుంచి 113 అర్జీలు స్వీకరించామని జెసి తెలిపారు.



స్టాలిన్‌ను పరామర్శిస్తున్న జక్కంపూడి గణేష్

స్టాలిన్‌కు గణేష్ పరామర్శ

ప్రజాశక్తి-కడియం

ఇటీవల కంటి శస్త్ర చికిత్స చేయించుకుని, ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న జేగురుపాడు సర్పంచ్ యాదల సతీష్ చంద్ర స్టాలిన్‌ను వైసిపి యువనేత జక్కంపూడి గణేష్ సోమవారం పరామర్శించారు. ఆయన ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట వేమగిరి మాజీ సర్పంచ్ వెలుగుబంటి వెంకటాచలం, ఎంపిటిసి ఆకుల సుధాకర్, యడ్ల రాజారమేష్, పథ్వీరాజ్, రాయుడు రాజేష్, రంకిరెడ్డి వీరకష్ణ, సాకా కిరణ్, తదితరులు ఉన్నారు.

పౌష్టికాహారంతో రక్తహీనత దూరం

ప్రజాశక్తి-పెరవలి

పౌష్టికాహారంతో రక్తహీనతను నివారించవచ్చని సిడిపిఒ ఎం.శ్రీలక్ష్మి అన్నారు. పెరవలి ఐసిడిసి కార్యాలయంలో సోమవారం పోషణ పక్వాడ కార్యాక్రమలో ఆమె మాట్లాడారు. బాలింతలు, గర్భిణులు, కిషోర్ బాలికలు పౌష్టికాహారం తీసుకుంటే రక్తహీనత నుంచి దూరం కావచ్చున్నారు. మిల్లెట్స్ తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ముడి మినుముల వాడకం వల్ల ఎముకులు పటిష్టంగా ఉంటాయని, వీటిలో ఫైబర్, ఐరన్, పొటాషియం బి 3 బి 12 మెండుగా ఉంటుందన్నారు. అనంతరం చిన్నారుల బరువులు ఎత్తులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సిహెచ్.లక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



లేగ దూడల ప్రదర్శన ప్రారంభిస్తున్న ఎంపిపి రాయుడు సునీత

పశువులకు కృత్రిమ గర్భధారణే మేలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

కృత్రిమ గర్భధారణ పద్ధతులే పశుగణాభివృద్ధికి మేలు చేస్తుందని పశుసంవర్ధక శాఖ ఏడి. బ్రహ్మ వేద తెలిపారు. పోలేకుర్రు పంచాయతీ పరిధిలో పల్లిగూడెం పశు వైద్యాధికారి డి. సుధా ఆధ్వర్యంలో జరిగిన లేగ దూడల ప్రదర్శనను ఎంపిపి రాయుడు సునీత ప్రారంభించారు. ఈ సందర్భంగా కృత్రిమ గర్భధారణ ద్వారా జన్మించిన ఉత్తమ లేగ దూడలను ఎంపిక చేసి ఆయా రైతులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మేలు జాతి పశువులు, పెంపకం, సీజనల్ వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రైతులకు తెలియజేశారు. కృత్రిమ గర్భధారణ ఇంజక్షన్లు కావలసిన రైతులు ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ ప్రదర్శనలో పంపన బుజ్జి అనే రైతుకు చెందిన పుంగనూరు దూడకు మొదటి బహుమతి, వలపల గోవిందరాజు చెందిన జెర్సీ దూడకు రెండో బహుమతి, త్రిమూర్తులుకు చెందిన ముర్రా జాతి దూడకు మూడో బహుమతి లభించింది. కార్యక్రమంలో సర్పంచ్ వెంటపల్లి సూరిబాబు, జెడ్పి మాజీ చైర్మన్ జున్నూరి రాజు, ఎంపిటి చైర్పన్ కుడుపూడి శివన్నారాయణ, వైస్ ఎంపిపి నాగేంద్రప్రసాద్, ఎంపిటిసి బల్ల సంధ్యారాణి, రాయుడు గంగాధర్, పోలేకుర్రు పంచాయతీ కార్యదర్శి జ్యోతి సుధ, సుమారు 40 మంది రైతులు పాల్గొన్నారు.

జగన్ పాలనలో డ్రగ్స్ మాఫియా

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఆంధ్రప్రదేశ్ డ్రగ్స్ మాఫియాకు అడ్డాగా మారిందనిటిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ తీవ్ర విమర్శలు చేశారు. కాకినాడ జిల్లా పార్టీ కార్యా లయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డారు. ముందుగా కీ.శే. వరుపుల రాజా మతి కి రెండు నిమిషాలు మౌనం పాటించి అనంతరం రాజా సతీమణి సత్యప్రభకు ప్రత్తిపాడు ఇన్చార్జ్ ఇచ్చి నందుకు చంద్రబాబు నాయుడుకి కతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో 7.5 లక్షల కిలోల గంజాయి పట్టుబడితే ఒక్క ఆంధ్ర లోనే 26 శాతం గంజాయి పట్టు బడటం జగన్ రెడ్డి అవినీతికి పరాకాష్ట అని అన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత తిరుమల తిరుపతి దేవస్థానం కొండపై డ్రగ్స్, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందన్నారు.. మోస పూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి మద్యపానం నిషేధిస్తానని హామీ ఇచ్చి మాట తప్పారని, దీంతో మధ్యతరగతి కుటుంబాల వారు రోడ్డున పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, సమావేశంలో, తూము కుమార్, కాకినాడ రూరల్ పార్టీ అధ్యక్షుడు రామదేవు సీతయ్య దొర, చప్పిడి వెంకటేశ్వరరావు, కొల్లాబత్తుల అప్పారావు, అనుకూల శ్రీకాంత్, జిలాని, ఉండవల్లి వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

భూ సర్వేను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - రౌతులపూడి

ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ సర్వేను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ శివకుమార్ అన్నారు. బలరామపురంలో సర్పంచ్ దాసరి సన్యాసి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. వివాదాలకు తావు లేకుండా సర్వే చేపట్టి రికార్డులను నమోదు చేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి గంటిమల రాజ్యలక్ష్మి, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు సత్యనారాయణ డిప్యూటీ తహశీల్దార్ సత్యనారాయణ, గోవింద్ కుమార్ తదితరులు ఉన్నారు.

యానాం వార్తలు



:అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎంఎల్ అశోక్

ప్రజా పనుల శాఖలో అవకతవకలపై విచారణ చేయాలి

ప్రజాశక్తి - యానాం

యానాం ప్రజా పనుల (పిడబ్ల్యుడి) శాఖలో జరుగుతున్న అవకతవకలపై విచారణ నిర్వహించాలని ఎంఎల్‌ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం పుదుచ్చేరి అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన మాట్లాడారు. యానాం నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధిపనులను పిడబ్ల్యుడి అధికారులు అడ్డుకుంటున్నారన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చిన కోట్లాది రూపాయిల నిధులను ఖర్చు చేయకుండా వాటిని ఎందుకు తిరిగి వెనుకకు మళ్లిస్తున్నారని పిడబ్ల్యుడి మంత్రి లక్ష్మీనారాయణను ప్రశ్నించారు. నియోజకవర్గ పరిధిలో రోడ్లు, డ్రెయినేజీ వ్యవస్థ అధ్వానంగా ఉన్నాయని వీటి నిర్మాణాలకు తక్షణం నిధులు మంజూరుచేయాలని కోరారు. దీనిపై మంత్రి లక్ష్మీనారాయణ సమాధాన మిస్తూ యానాంకు సంబంధించి 50కి పైగా వివిధ పనులకు నిధులు మంజూరుచేస్తామని హామీ ఇచ్చారని ఎంఎల్‌ఎ తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న సత్యనారాయణ

నీటిని వృథా చేయొద్దు ఘనంగా ప్రపంచ జల దినోత్సవం

ప్రపంచ జల దినోత్సవం దశ దిశ ఉత్సవంలో భాగంగా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర పర్యావరణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక పెరుంతలైవార్ కామరాజర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం దంగేటి త్రిమూర్తులు అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కెవివి రాష్ట్ర నాయకులు సత్యనారాయణ మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక సైన్సు ప్రచారం చేసే సంస్థ అని, నేడు మనం అనుభవిస్తున్న సౌకర్యాలు, యంత్రాలు, ఎలక్ట్రానిక్ ఉపకరణాలు అన్నీ సైన్సు అందించిన ఫలితాలే అని విద్యార్థులకు వివరించారు. దశ దిశ ఉత్సవాలు మూడు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం 'నీటిని పొదుపు చేయండి' 'నీటిని వృథా చేయవద్దు.. మున్సిపల్ కుళాయి నీటిని పొదుపుగా వాడండి' అని గ్రామ వీధులలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించారు.

హెచ్ఐవి పై అవగాహన సదస్సు

యానాం ఉమా ఎడ్యుకేషనల్ అండ్ టెక్నికల్ సొసైటీ చైల్డ్ లైన్ ఆధ్వర్యంలో హెచ్ఐవిపై అవగాహన సదస్సు కోఆర్డినేటర్ కె.శ్రీనివాస్ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. కె శ్రీనివాస్ మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులను సమాజంలో ఏ విధంగా భాగస్వామ్యం చేసుకోవాలో,ప్రభుత్వ స్వచ్ఛంద సేవా సంస్థలు కల్పిస్తున్న సౌకర్యాలపై ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పిఎం కరుణాకర్ ల్, చైల్డ్ లైన్ సిబ్బంది కెదేవి శ్రీదేవి, హెచ్ నూకరత్నం, ఎం.గీత, విజయలక్ష్మి, కె.శాంతకుమారి, పి.మంగాదేవి, రేవతి తదితరులు పాల్గొన్నారు.



మునిస్వామిని సత్కరిస్తున్న నూతన మున్సిపల్ కమిషనర్ గోయెల్

నూతన మున్సిపల్ కమిషనర్‌గా గోయెల్ బాధ్యతల స్వీకరణ

యానాం నూతన మున్సిపల్ కమిషనర్‌గా ద్విజ్ గోయెల్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన నూతన కమిషనర్ ఆర్ఎఒ మునిస్వామిని కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం మున్సిపాల్ ఉద్యోగులు కలిసి కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.



సిఎం రంగసామి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఉద్యోగులు

ఫలించిన ఓచర్ పెయిడ్ ఉద్యోగుల ఉద్యమం

యానాం ప్రజా పనుల శాఖలో ఏళ్ల తరబడి పనిచేస్తున్న ఓచర్ పెయిడ్ ఉద్యోగుల ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో చేసిన ఉద్యమం ఫలిం చింది. ఈ మేరకు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ముందుకు రావడంతో ఆందోళనలు ఇక్కడితో విరమించారు. సోమవారం జరిగిన పుదుచ్చేరి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో సీఎం రంగస్వామి ఓచర్ పెయిడ్ ఉద్యోగులకు ప్రకటించిన రూ.15వేల నుండి రూ.18 వేల జీతం పెంచుతు న్నట్లు ప్రకటించారు. ఉద్యోగులు సీఎం రంగస్వామికి కృతజ్ఞతలు తెలుపుతూ బాణాసంచా కాల్చి, సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలోని చివటం గ్రామం నుంచి పాలంగి వరకూ నిర్మిస్తున్న బిటి రోడ్డు పనులను వైసిపి మండల కన్వీనర్ కఠారి సిద్ధార్ధ రాజు సోమవారం పరిశీలించారు. గోతులు, గుంతల మయమై ప్రయాణికులకు, వాహనదారులకు ఇబ్బందిగా ఉన్న రోడ్డు నిర్మాణానికి నిధులను ఎంఎల్‌ఎ జి.శ్రీనివాస్ నాయుడు మంజూరు చేశారని ఆయన తెలిపారు. పనులను నాణ్యతతా ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేయాలని ఎంఎల్‌ఎ ఆదేశించారని రాజు తెలిపారు. ఈ తారు రోడ్డు పనులు రెండు రోజుల్లో పూర్తి చేస్తామని, అనంతరం చివటం గ్రామంలో సిసి రోడ్డును రెండు నెలల్లో పూర్తి చేస్తామని పంచాయతీరాజ్ డిఇ మణికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ త్రిసభ్య కమిటీ అధ్యక్షులు కొఠారు సత్యనారాయణ, వైసిపి నాయకులు దాసరి మునిరాజు, గోడి శ్రీనివాస్, అరిగెల రాధాకృష్ణ, చిటికెన ముత్యాలరావు, జి.చినవెంకన్న, వీరమల్లు మురళీకృష్ణ, పి.శ్రీనివాస్, మాచవరపు వెంకట హరికష్ణ ఉన్నారు.



రోడ్డు పనులను పరిశీలిస్తున్న నాయకులు



జెసిని అభినందిస్తున్న అధికారులు

జెసి తేజ్ భరత్‌కు పలువురి అభినందన

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ముస్సోరిలో ఇటీవల శిక్షణ అనంతరం విధుల్లో చేరిన జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్ భరత్‌ను సోమవారం జిల్లా అధికారులు అభినందించారు. శిక్షణ అనంతరం నిర్వహించే పోటీ పరీక్షల్లో 139 మంది పాల్గొనగా వారిలో జెసి తేజ్ భరత్ ప్రథమ స్థానం దక్కించుకున్నారు. బృంద విభాగంలో సభ్యునిగా 'భారత దర్శనం' అంశంపై ప్రెజెంటేషన్‌లోనూ జెసి ప్రథమ స్థానంలో నిలిచారు. ఆయనను అభినందించిన వారిలో డిఆర్‌ఒ జి.నరసింహులు, టూరిజం ఆర్ఎం వి.స్వామినాయుడు, డిసిహెచ్ఒ డాక్టర్ సనత్ కుమారి, సిపిఒ కె.ప్రకాశరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్. మాధవరావు, పశు సంవర్ధక శాఖ అధికారి ఎస్‌జిటి సత్యగోవిందం, పిఆర్ ఎస్ఇ ఎస్‌బివి. ప్రసాద్, డ్వామా పీడీ జిఎస్.రామగోపాల్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ కె.విజయకుమారి, డిఇఒ అబ్రహ తదితరులు ఉన్నారు.

'వంగపండు' కుటుంబానికి 'గోరంట్ల' పరామర్శ

కడియం : పితృ వియోగంతో బాధపడుతున్న కడియం సీనియర్ జర్నలిస్టు వంగపండు వీరభద్రరావు సోదరులను సోమవారం రాజమహేంద్రవరం రూరల్ ఎంఎల్‌ఎ గోరంట్ల బుచ్చయ్య చౌదరి పరామర్శించారు. ఈ సందర్భంగా రామకష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో మండల టిడిపి అధ్యక్షులు వెలుగుబంటి నాని, మత్సేటి ప్రసాద్ ఉన్నారు.

పేద విద్యార్థికి మానవత సాయం

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లి మండలం మానవతా సంస్థ వారు కృష్ణంపాలెం గ్రామానికి చెందిన ఇంటర్ విద్యార్థిని కడలి నాగశ్రీకి చదువు కోసం రూ.ఐదు వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ కేసిరాజు సీతారామయ్య, కేసిరాజు రాజకుమార్, మండల చైర్మన్ బలుసు సత్యనారాయణ, వైస్ చైర్మన్ పప్పు వెంకట రామారావు, యలమాటి సత్యనారాయణ, ఆచంట రాంబాబు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ భరత్, చందన తదితరులు

విగ్రహ ప్రతిష్ఠాపనలో ప్రముఖులు

ప్రజాశక్తి-కడియం

మాధవరాయుడుపాలెంలో నిర్మించిన భువనేశ్వరీ సమేత చంద్రమౌళీశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠాపనలో సోమవారం పలువురు ప్రముఖులు పాల్గొని పూజలు చేశారు. ఎంపీ మార్గాని భరత్ రామ్, ఎంఎల్‌ఎ గోరంట్ల బుచ్చియ్య చౌదరి, మాజీ ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ, జనసేన నేత కందుల దుర్గేష్, వైసిపి రాజమహేంద్రవరం రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్, ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్, గిరజాల బాబు, సర్పంచ్ అన్నందేవుల చంటి పాల్గొన్నారు.

నేడు 104 వాహన ప్రారంభోత్సవం

ప్రజాశక్తి-పెరవలి

పెరవలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కొత్తగా మంజూరైన 104 సంచార వైద్య వాహనాన్ని మంగళవారం దీపిక కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ వద్ద ఎంఎల్‌ఎ జి.శ్రీనివాస్ నాయుడు ప్రారంభిస్తారని వైద్యాధికారి ఎహెచ్.విజయకుమార్, ఎ.సత్యకృష్ణవేణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఎంపిటిసిలు హాజరు కావాలని ఆయన కోరారు.

పాస్‌పోర్ట్ పోయినది

కాకినాడ జిల్లా, కాకినాడ, జె.రామారావు పేటకు చెందిన మహమ్మద్ రఫీ పాస్‌పోర్ట్ (పాస్‌పోర్ట్ నెంబర్ P8709791) ఉపాధి నిమిత్తము డాక్టర్ బి॥ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా మల్కిపురం వెళ్లి మల్కిపురం బస్టాండ్‌లో బస్ దిగి జిరాక్స్ కోరకు వెళుతుండగా మార్గమధ్యలో పాస్‌పోర్ట్ పడిపోయినది. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్‌కు అందజేయగలరు.

మహమ్మద్ రఫీ
తండ్రి: మహమ్మద్ బాషా,
జె. రామారావుపేట, కాకినాడ,
కాకినాడ జిల్లా. సెల్: 99893 17880

గ్రామ పంచాయితీ కార్యాలయము - మెర్నిపాడు

రి.క.నెం. /2023 — **టెండరు నోటీసు** — తేది. 27-03-2023

డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండపేట మండలంలోని మెర్నిపాడు గ్రామ పంచాయతీకి 2023-2024 సంవత్సరమునకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా సామాన్లు సప్లై చేయుటకు గాను టెండర్లు కోరబడున్నవి. సదరు టెండర్లు ది. 31-03-2024 సంవత్సరము తేదీన ఉదయం 12:00 గంటల వరకు మెర్నిపాడు గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద గ్రామ కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతిని మరియొకరిచే గారి టెండర్లు తీసుకొనబడి సదరు సీల్డు టెండర్లు అదే రోజు మధ్యాహ్నం గం॥ 2:00 లకు అప్పటికి హాజరైన టెండరు దారుల సమక్షములో తెరవబడును. టెండరు ప్రక్రియకు సంబంధించి ఇతర విషయములు కొరకు గ్రామ పంచచాయితీ పనిచేయువేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును. ధరావత్తు చెల్లించని టెండర్లు స్వీకరించబడవు.

వ.నెం	అయిటమ వివరములు	టెండరు ధరావత్తు
1	2023-24 సంవత్సరమునకు గాను గ్రామ పంచాయితీకి కావలసిన (PH సామాగ్రి) ముగ్గు, బ్లీచింగ్, హైపోక్లోరైడ్ మొ॥లగు ప్రజారోగ్య సామాన్లు సప్లయి చేయుట	రూ.100/-
2	2023-24 సంవత్సరమునకు గాను గ్రామ పంచాయితీకి కావలసిన (PWS సామాగ్రి) చేతి పైపులు మరియు కుళాయి విడిభాగములు సప్లయి చేయుట	రూ.100/-
3	2023-24 సంవత్సరమునకు గాను గ్రామ పంచాయితీకి కావలసిన ఎలక్ట్రికల్ సామాగ్రి మరియు విడి భాగములు సప్లయి చేయుట	రూ.100/-

గారపాటి సౌజన్య, సర్పంచ్, గ్రామపంచాయితీ, మెర్నిపాడు
సం/- **వి.వి.ఆర్.కె.రాజు,** పంచాయితీ కార్యదర్శి, గ్రామపంచాయితీ, మెర్నిపాడు, మండపేట మండలం

నడకదారి భక్తులకు ప్రత్యేక దర్శనం కల్పించండి

డయల్ యువర్ ఇఒకు పలువురి వినతి

ప్రజాశక్తి - అన్నవరం

అన్నవరం దేవస్థానం కొండపైకి మెట్ల మార్గం ద్వారా వెళ్లే యాత్రికులకు ప్రత్యేక దర్శనం కల్పించాలని సోమవారం కొండపైన డయల్ యువర్ ఇఒ నిర్వహించిన కార్యక్రమంలో అన్నవరానికి చెందిన డి మురళి సూచించారు. బైపాస్‌లో ఉన్న సత్యదేవుని నమూనా ఆలయం వద్ద మెయిన్ రోడ్‌లో తొలి పావంచా వద్ద ఉన్న బాత్ రూములు అపరిశుభ్రంగా ఉన్నాయని దుర్గంధం వస్తోందని విశాఖపట్నం చెందిన ఓ మహిళ ఫిర్యాదు చేశారు వన దుర్గ ఆలయంలో సేవా టిక్కెట్లు తీసుకున్న భక్తులకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని ప్రసాదం అందడం లేదని తునికి చెందిన ఒకరు ఫిర్యాదు చేశారు. బైపాస్ నమోనా ఆలయం వద్ద పండ్ల దుకాణం వేలం నిర్వ హించాలని, దేవస్థానం అనంత లక్ష్మి సత్రం వద్ద కబ్జా స్థలాన్ని ఖాళీ చేయించి దేవస్థానం షాప్ లు కట్టిస్తే ఆదాయం వస్తుందని, రహదారి విస్తరణ పెరుగుతుందని స్థానికుడు ఈర్లు శ్రీనివాస్ సూచించారు. ఈ సందర్భంగా ఈవో ఆజాద్ మాట్లాడుతూ భక్తులు అందించిన పలు సలహాల మేరకు సమస్యలు సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు.



డయల్ యువర్ ఇఒలో సమస్యలు వింటున్న చంద్రశేఖర్ ఆజాద్

నోటీసు
మహారాజశ్రీ 2వ అదనపు డిస్ట్రిక్ట్ కోర్టు, అమలాపురం
I.A. 468/20 in O.S. 23/19

Between:
గ్రంధి వీరవెంకట సత్యన్నారాయణ గుప్త -వాది
AND
సానా మంగాయమ్మ (లేటు) మరియు వగైరాలు -ప్రతివాదులు

10వ ప్రతివాది:
శ్రీమతి చిక్కాల సత్యవతి,
W/o. రామకృష్ణ, House wife,
పెదమల్లువారి వీధి,
జగన్నాధపురం, కాకినాడ.

ఈ దావాలో మొదటి ప్రతివాది అయిన సానా మంగాయమ్మ (లేటు) గారికి మీరు కూడా వారసురాలుగా మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకోకుండా కాలయాపన చేస్తూ ఉండటం వలన శ్రీ కోర్టు వారు 10వ ప్రతివాదిగా మీకు నోటీసు ఆర్డరు వేసినారు. మీరు **ది. 31-3-2023వ తేదీన ఉదయం 10.30 గంటలకు** మీరు ప్రత్యక్షంగా గాని, లాయరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరు అయ్యి మీకు ఆక్షేపణలు ఏమైన ఉన్నచో తెలుపగలరు. లేనిచో మీ పరోక్షమున కేసు కొట్టివేయుదురు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)
T.S.S.KAMAL, Advocate
అమలాపురం Amalapuram
ది.27-3-23 Cell: 7013665313

పబ్లిక్ నోటీసు

ఇందుమూలముగా యావన్మందికీ తెలియజేయునది ఏమనగా.., తూ॥గో॥జిల్లా, నిడదవోలు (మం), శెట్టిపేట, కెనాల్ రోడ్, డో.నెం. 5-62 నివాసి **బెల్లపుకొండ సత్యమూర్తి (తండ్రి: కృష్ణమూర్తి)** అను వారు, వారి సంపూర్ణ స్వాధీన హక్కుభుక్తములలో గల ఈ దిగువ షెడ్యూలు ఆస్థికి నాకు **(సిరిపురపు చంద్రశేఖర్ రెడ్డి)** ది.22-12-2022వ తేదీన క్రయ అగ్రిమెంటు వ్రాసియున్నారు. శేషించిన క్రియధనం నా నుండి పొంది, షెడ్యూలు ఆస్థికి నా పేరున గాని, నేను కోరిన వారి పేరున గాని రిజిష్టర్డు క్రియ దస్తావేజు వ్రాసి ఇవ్వవలసియున్నది. నేను రిజిస్ట్రేషన్ నిమిత్తం తదుపరి చర్యలు తీసుకొనుచున్నాను. కావున, షెడ్యూలు ఆస్థిపై ఎవరైనా ఎటువంటి అగ్రిమెంట్లు, క్రయ విక్రయాలు, వగైరా లావాదేవీలు జరిపిన ఎడల అవి ఏమీ షెడ్యూలు ఆస్థిలో నాకు గల హక్కుకు బైండ్ కావని ఈ పబ్లిక్ నోటీసు ద్వారా ఇందుమూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు: తూ॥గో॥జిల్లా, తాళ్ళపూడి మండలం, శ్రీ వేగేశ్వరపురం సబ్-రిజిస్ట్రార్ వారి ఆఫీసులో చేరిన, తుపాకులగూడెం పంచాయితీ గల తుపాకులగూడెం గ్రామము తాలూకు జిరాయితీ మెరక ఆర్.యస్.నెం. 414-1సి రుకు ప్రస్తుత ఆర్.యస్.నెం. 414-1సి (జె) దాఖలా య.5-00 ట్లు భూమికి హద్దులు: **తూర్పు:** పబ్లిక్ పుంత. **దక్షిణం:** మారెడ్డి వెంకట సుజాత గారి భూమి. **పడమర:** ఆర్.యస్.నెం. 49 దాఖలా భూమి. **ఉత్తరం:** మోపిదవి వెంకటలక్ష్మి గారి భూమి.

సిరిపురపు చంద్రశేఖర్ రెడ్డి
తండ్రి: నరసింహారెడ్డి, కుకునూరు గ్రామం, తాళ్ళపూడి (మం), తూ॥గో॥జిల్లా.
సెల్: 80084 18888

ప్రకటన
మహారాజశ్రీ నర్సీపట్నం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.A. 169/2022 E.A. 29/2020
E.P. 86/2005 O.S. 8/2001

Between:
Komamapalli Jeevan Roy .... Petitioner / DHR
And:
Chinchilada Krishnam Raju (died) and others ... Respondent's/JDR's
U/s 50 CPC Notice to R10 and R11

R-10: దెందుకూరి శ్రీదేవి, భర్త వెంకట సత్యనాగ నూకవర్మరాజు
R/o. డో.నెం. 69-28-5, గాంధీపురం, లాలాచెరువు, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా.
R-11: గుంటూరు లలితాదేవి భర్త సత్యనారాయణరాజు
R/o. డో.నెం. 2-4-86, కుమ్మరిలోవ గ్రామం, తుని మండలం, పూర్వం తూర్పు గోదావరి జిల్లా. ప్రస్తుతం కాకినాడ జిల్లా.

పై నెంబరు అమలులో **E.A. 29/2020**లో చనిపోయిన **R1 1st JDR** అయిన చెంచిలాడ కృష్ణంరాజుగారి యొక్క ముఖ్య సన్నిహిత వారసులుగా మిమ్ము పై నెంబరులో **R10, R11 JDR**లు 10,11లుగా చేర్చించమని కోరుచూ పై నెంబరు పిటిషను దాఖలు చేసినందున, పై కోర్టువారు పై నెంబరు **E.A. 169/2022 U/S 50 CPC Notice,** మీకు నోటీసు నిమిత్తం పై కోర్టులో **తే: 18-04-2023దీని** వాయిదా అయివున్నది. కాగా మీకు ఎట్టి ఆక్షేపన్లు యున్నయెడల పై తేదీని పై కోర్టులో **ఉదయం 10-30ని॥ గంటలకు** హాజరు అయి తెలియజేయవలెను. మీరు హాజరు కాని ఎడల మీ పరోక్షమున తీర్మానించచ మగునని యిందు మూలంగా మీకు యీ ప్రకటన మూలంగా తెలియజేయడమయినది.

అనిమిరెడ్డి గోవిందరావు B.A.,L.L.B.
పిటిషనర్/డిహెచ్ఆర్ తరపు న్యాయవాది
7వ వార్డు, కొత్తవీధి, నర్సీపట్నం
నర్సీపట్నం పూర్వం విశాఖపట్నం జిల్లా. ప్రస్తుతం అనకాపల్లి జిల్లా.
తే:27-3-23 సెల్: 9247547844

In The Court Of The IInd Additional District & Sessions Judge (MACT) Amalapuram, East Godavari District
M.V.O.P.No. 203/2022

Between:
Yallamilli Sai ...Petitioner
AND
Navundru Nagaraju and others ...Respondents

Notice to Respondent:
R-2: Ramanathi Mohan Rao, S/o. Viswanadham, Hindu, Age Not Known, D.No. 7-94, Molleti Vari Palem, Allavaram Mandal, E.G.Dist., Pin: 533 217 (Owner of Tata ACE Bearing Regd. No. AP 05 TN 1778)

In the above M.V.O.P.No. 203/2022 the 2nd respondent hearing date stand posted to **08-05-2023 at 10:30 A.M. before the 2nd Additional District and sessions Judge, Amalapuram, E.G.Dist.** Hence take notice that if you fail to appear before the said court on that day, the matter will be decided ex party in your absence.

Hearing Date : 08-05-2023

N.RAJASEKHAR
Amalapuram, 25-3-2023. Advocate, Amalapuram. Cell: 98491 93665

In The Court Of The IInd Additional District & Sessions Judge (MACT) Amalapuram, East Godavari District
M.V.O.P.No. 204/2022

Between:
Gurrapu Sudheer Kumar ...Petitioner
AND
Navundru Nagaraju and others ...Respondents

Notice to Respondent:
R-2: Ramanathi Mohan Rao, S/o. Viswanadham, Hindu, Age Not Known, D.No. 7-94, Molleti Vari Palem, Allavaram Mandal, E.G.Dist., Pin: 533 217 (Owner of Tata ACE Bearing Regd. No. AP 05 TN 1778)

In the above M.V.O.P.No. 204/2022 the 2nd respondent hearing date stand posted to **08-05-2023 at 10:30 A.M. before the 2nd Additional District and sessions Judge, Amalapuram, E.G.Dist.** Hence take notice that if you fail to appear before the said court on that day, the matter will be decided ex party in your absence.

Hearing Date : 08-05-2023

N.RAJASEKHAR
Amalapuram, 25-3-2023. Advocate, Amalapuram. Cell: 98491 93665

In The Court Of The IInd Additional District & Sessions Judge (MACT) Amalapuram, East Godavari District
M.V.O.P.No. 205/2022

Between:
Rokkala Suresh ...Petitioner
AND
Navundru Nagaraju and others ...Respondents

Notice to Respondent:
R-2: Ramanathi Mohan Rao, S/o. Viswanadham, Hindu, Age Not Known, D.No. 7-94, Molleti Vari Palem, Allavaram Mandal, E.G.Dist., Pin: 533 217 (Owner of Tata ACE Bearing Regd. No. AP 05 TN 1778)

In the above M.V.O.P.No. 205/2022 the 2nd respondent hearing date stand posted to **08-05-2023 at 10:30 A.M. before the 2nd Additional District and sessions Judge, Amalapuram, E.G.Dist.** Hence take notice that if you fail to appear before the said court on that day, the matter will be decided ex party in your absence.

Hearing Date : 08-05-2023

N.RAJASEKHAR
Amalapuram, 25-3-2023. Advocate, Amalapuram. Cell: 98491 93665

మహారాజశ్రీ ప్రత్తిపాడు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఒ.యస్.నెం. 11/2023
ఐ.ఏ.నెం. 54/2023
ఐ.ఏ.నెం. 82/2023
ఐ.ఏ.నెం. 83/2023
ఐ.ఏ.నెం. 84/2023

బిట్వీన్:
నక్కా సింహాచలం ...వాది
మరియు
మొరుకుర్తి కృష్ణ, తండ్రి: అప్పారావు, ప్రత్తిపాడు గ్రామం మరియు మండలం, ప్రత్తిపాడు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ వద్ద, కాకినాడ జిల్లా. ...ప్రతివాది

పై నెంబరు కేసులో వాది మీపై దావాలో పేర్కొన్న పరిహారములు కోరుచూ దావా దాఖలు చేసి ఎన్ని పర్యాయములు దావా సమన్లు పంపిననూ మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారి ఆదేశాలు మేరకు మీకు ఇదే ఆఖరిసారిగా ఈ పేపరు ప్రకటన రూపంలో దావా సమన్లు కోరడమైనది. పై కేసు పై కోర్టులో **ది.03-04-2023వ తేదీన తుదిగా వాయిదా అయి ఉన్నది. ఆ తేదీ నాడు మీరు స్వయంగా గాని లేదా న్యాయవాది ద్వారా గాని కోర్టుకి హాజరయ్యి మీయొక్క అభ్యంతరములు తెలియపరచవలెను.** లేనిచో మీ పరోక్షమున దావా పరిహారములు నిర్ణయించబడును.

పలివెల నాగేంద్రరాజు
ప్రత్తిపాడు, న్యాయవాది, ప్రత్తిపాడు.
28-3-23. సెల్: 95156 05566